### వైమానిక దళ ఉద్యోగాల పేరుతో

## మోసం.. అరెస్టు



కుత్బుల్లాపూర్, జూన్ 4: ఎయిర్‌ఫోర్స్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ మోసగించిన ఓ వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం మేరకు.. జయబేరి కాలనీ బాలాజీ రెసిడెన్సీలో కేతావత్ సంతోష్ ఉంటున్నాడు. తనకు ఎయిర్‌ఫోర్స్ ఉన్నతాధికారులతో మంచి పరిచయాలు ఉన్నాయని, ఉద్యోగాలు ఇప్పిస్తానని పలువురితో నమ్మబలికాడు. ఒక్కొక్కరి వద్ద రూ.3 లక్షల నుంచి 6 లక్షల చొప్పున సుమారు రూ. కోటి వరకు వసూలు చేశాడు. ఆపై బోగస్ ఇంటర్వ్యూ చేసి నకిలీ పత్రాలు, స్టాంపులతో పరీక్షలు నిర్వహించి ఆఫర్ లెటర్లను కూడా ఇచ్చాడు. నిజమేనని నమ్మిన యువత ఆఫర్ లెటర్లను ఎయిర్‌ఫోర్స్‌లో చూపించగా.. బోగస్ అని తేలింది. సంతోష్ మోసగించినట్టు తేలడంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు. నిందితుడిపై నిఘా పెట్టిన పేట్ బషీరాబాద్ పోలీసులు మంగళవారం అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు.

## ఎర్రగడ్డ కార్పొరేటర్ షాహీన్‌బేగం మృతి



ఎర్రగడ్డ, జూన్ 4: జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని ఎర్రగడ్డ డివిజన్ కార్పొరేటర్ షాహీన్‌బేగం అనారోగ్యంతో మంగళవారం ఉదయం మృతి చెందింది. ఆమె భర్త ఎర్రగడ్డ డివిజన్ మాజీ కార్పొరేటర్ అయిన మహ్మద్ షరీఫ్ కూడా అనారోగ్యంతో ఏడు నెలల కిందట చనిపోయాడు. భర్త మృతితో మనస్తాపానికి గురైన షాహీన్‌బేగం ఆరోగ్య పరిస్థితి రోజురోజుకూ క్షీణిస్తూ వచ్చింది. ఈ క్రమంలో ఆమె ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా మారడంతో చికిత్స కోసం వారం రోజుల కిందట ఓ ప్రైవేటు దవాఖానలో కుటుంబ సభ్యులు చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతున్న ఆమె మంగళవారం ఉదయం చనిపోయింది. ఆమె తొలిసారి 2016లో ఎర్రగడ్డ నుంచి ఎంఐఎం పార్టీ తరఫున పోటీ చేసి కార్పొరేటర్‌గా గెలిచింది. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో కూడా అదే పార్టీ నుంచి పోటీ చేసిన షాహీన్ బేగం విజయం సాధించింది.

## మత విద్వేషాలు.. ముగ్గురి అరెస్టు

అడ్డగుట్ట, జూన్ 4: సోషల్ మీడియాలో వీడియోలను పోస్టు చేస్తూ మత విద్వేషాలను రెచ్చగొడుతున్న ఓ యువకుడు, ఇద్దరు మైనర్లను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించాడు. ఈ ఘటన చిలకలగూడ పోలీసుల కథనం ప్రకారం.. వెస్ట్ మారేడుపల్లికి చెందిన నోయల్ శోభిత్ రాజ్ (18), సీతాఫల్‌మండికి చెందిన మరో ఇద్దరు మైనర్లు కలిసి ఓ వర్గాన్ని ఉద్దేశించి 'హైదరాబాదీ జెమ్స్‌బాండ్' అకౌంట్‌పై ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియోలను పోస్టు చేశారు. సదరు వీడియోలు ఓ వర్గాన్ని రెచ్చగొట్టే విధంగా ఉన్నాయి. మహ్మద్ ఇనాయత్ ఉల్లా షరీఫ్ సోమవారం ఉదయం 11 గంటల సమయంలో ఆ వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో చూసి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో సదరు యువకులను ఈస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకొని చిలకలగూడ పోలీసులకు అప్పగించారు. పోలీసుల దర్యాప్తులో యువకులు నేరాన్ని అంగీకరించారు. యువకుల నుంచి సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం వారిని రిమాండ్‌కు తరలించినట్లు చిలకలగూడ పోలీసులు తెలిపారు.

### గొర్రెల పంపిణీ కుంభకోణంలో..

## కస్టడీకి కోరుతూ ఏసీబీ పిటిషన్ దాఖలు

నాంపల్లి కోర్టులు, జూన్ 4 (నమస్తే తెలంగాణ): గొర్రెల పంపిణీ కుంభకోణంలో రిమాండ్ ఖైదీలుగా ఉన్న గుండమరాజు కళ్యాణ్ కుమార్, రాష్ట్ర గొర్రెలు, మేకల సహకార సమాఖ్య చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సభావత్ రాంచందర్‌ను ఏడు రోజుల కస్టడీకి అప్పగించాలని కోరుతూ ఏసీబీ అధికారులు మంగళవారం పిటిషన్ దాఖలు చేశారు. గొర్రెల పంపిణీలో నిబంధనలను ఉల్లంఘించి, రూ.700 కోట్ల అవినీతికి పాల్పడినట్లు అధికారులు పిటిషన్‌లో పేర్కొన్నారు. కీలక పత్రాలు, జప్తు చేసిన సాక్ష్యాధారాలపై వారి నుంచి సమాచారం తెలుసుకునేందుకు కస్టడీకి ఇవ్వాలని కోరారు. వీరిద్దరి నుంచి పూర్తిస్థాయి సమాచారాన్ని సేకరించాల్సి ఉన్నదని, సమయం లేకపోవడంతో విచారణ పూర్తికాలేదన్నారు. బినామీల పేర్లతో గొర్రెల పంపిణీ జరిగినట్లు ప్రాథమిక విచారణలో తేలిందన్నారు. విచారణ సమయంలో నిందితులు సహకరించలేదని, కస్టడీకి తీసుకుని అన్ని వివరాలను సేకరించాల్సి ఉన్నదన్నారు. నిందితుల తరపు న్యాయవాదికి అధికారులు నోటీసులు అందించారు. కౌంటర్ దాఖలు చేయాలని న్యాయవాదిని కోరుతూ.. విచారణను బుధవారానికి వాయిదా వేస్తూ కోర్టు ఆదేశించింది.

## ఎగ్జిట్‌పోల్ చూసి.. బెట్టింగ్

### ఫలితాలతో బోల్తాపడ్డ వైసీపీ బెట్టర్స్

సిటీబ్యూరో, జూన్ 4 (నమస్తే తెలంగాణ): ఒకపక్క దేశ రాజకీయాల్లో బీజేపీకి ప్రతికూల ఫలితాలు వస్తుండటం.. మరోపక్క ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ కూటమి విజయదుందుబి మోగిస్తూ ఫలితాలు వెలువడ్డాయి. అయితే, హైదరాబాద్‌తో పాటు ఏపీలోని పలు ప్రాంతాలు విదేశాల్లోని పలువురు టీడీపీ, వైసీపీ కార్యకర్తలు బెట్టింగ్‌లు నిర్వహించారు. కొందరు టీడీపీ గెలుస్తుందంటే.. మరొకరు వైసీపీ గెలుస్తుందని బెట్టింగ్‌లు పెట్టారు. ఎగ్జిట్‌పోల్స్‌తో టీడీపీకి విజయావకాశాలు తగ్గుతున్నాయని కొన్ని సంస్థలు చెప్పాయి. అంతకు ముందు నుంచే బెట్టింగ్‌ల జోరు ఉండటం, ఎగ్జిట్ పోల్ తరువాత ఆ జోరు మరింత పెరిగింది. వెయ్యి రూపాయల నుంచి కోట్ల రూపాయల వరకు ఈ బెట్టింగ్‌లు జరిగాయి. కొందరైతే ఫలానా పార్టీపై బెట్టింగ్ పెట్టామని చెబుతూ.. ఒప్పంద పత్రాలను సోషల్ మీడియాలో పెట్టారు. సంక్షేమ పథకాలే వైసీపీని పక్కాగా గెలిపిస్తాయని చాలా మంది భావించారు. ఈ క్రమంలో వైసీపీపై బెట్టింగ్ పెట్టిన వాళ్లు కూడా చాలా మంది ఉన్నారు. అలాంటి వాళ్లందరూ.. ఏపీలో ఫలితాలు టీడీపీ వైపు వన్‌సైడ్ వస్తుండటంతో ఖంగుతిన్నారు. టీడీపీపై బెట్టింగ్ పెట్టిన వాళ్లు సంబురాల్లో మునిగిపోవడంతో, వైసీపీపై బెట్టింగ్ పెట్టిన వాళ్లు నిరుత్సాహానికి గురయ్యారు. హైదరాబాద్‌లో కూడా చాలా మంది బెట్టింగ్ పెట్టినవాళ్లున్నారు. బెట్టింగ్ చట్టవిరుద్ధమైనా పట్టించుకునే వారు లేరన్న విమర్శలున్నాయి,



తెలంగాణ పోలీస్ అకాడమీ ఇంటర్‌చేంజ్ రోటరీ వద్ద ట్రాఫిక్ నిలిచిపోయి ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

## ఔటర్ కూడళ్లలో ట్రాఫిక్ చిక్కులు

### రీ డిజైన్ చేపట్టని అధికారులు

### నిత్యకృత్యంగా మారుతున్న ట్రాఫిక్ సమస్య

సిటీబ్యూరో, జూన్ 4 (నమస్తే తెలంగాణ): ఔటర్ రింగు రోడ్డు ఇంటర్ చేంజ్‌ల వద్ద శాస్త్రీయంగా నిర్మాణం చేపట్టకపోవడంతో నిత్యం ట్రాఫిక్ సమస్యలకు దారి తీస్తోంది. గ్రేటర్ చుట్టూ 158 కి.మీ. మేర నిర్మించిన ఔటర్ రింగు రోడ్డుపై 21 చోట్ల ఇంటర్ చేంజ్‌లను నిర్మించినా.. ఒక్కోచోట ఒక్కో రకంగా నిర్మించారు. ముఖ్యంగా రోటరీలు నిర్మించిన చోట వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. ఓఆర్‌ఆర్ మీదుగా వచ్చే వాహనాలు కిందకు దిగే సమయంలో వృత్తాకారంలో రోటరీ నిర్మించడంతో అక్కడ ఒకేసారి 5 మార్గాల నుంచి వాహనాలు వస్తున్నాయి. దీంతో ఆ రోటరీ చుట్టూ తిరిగి వెళ్లే సమయంలో కొందరు వాహనదారులు గందరగోళానికి గురవుతున్నారు. అదే సమయంలో వాహనాల రద్దీ పెరిగినప్పుడు ఒక్కసారిగా రోటరీ చుట్టు వాహనాలు బారులు తీరుతుండటంతో ట్రాఫిక్ సమస్యలకు దారి తీస్తోంది. ఆయా రోటరీల వద్ద తరచూ ట్రాఫిక్ పోలీసులు విధులు నిర్వహించకపోవడంతో ట్రాఫిక్ తీవ్ర స్థాయికి చేరుకుంటోంది. ఈ రోటరీలు అత్యధికంగా ట్రాఫిక్ రద్దీ ఉండే నానక్‌రాంగూడ, నార్సింగి, తెలంగాణ పోలీస్ అకాడమీ ఓఆర్‌ఆర్ ఇంటర్‌చేంజ్‌లలో ఉన్నాయి.

### రీ డిజైన్‌తోనే పరిష్కారం..

నగర శివారు ప్రాంతమైన నానక్‌రాంగూడ ఓఆర్‌ఆర్ ఇంటర్‌చేంజ్ చుట్టు పక్కల భారీ సంఖ్యలో ఆకాశహర్మ్యాలు నిర్మాణంలో ఉన్నాయి. ముఖ్యంగా ఈ కూడలిలో ఖాజాగూడ వైపు రోడ్డుకు ఇరువైపులా 22 అంతస్తుల నుంచి మొదలుకొని 36 అంతస్తులతో భారీ బహుళ అంతస్తుల వ్యాపార, వాణిజ్య భవనాలు నిర్మాణంలో ఉన్నాయి. కూడలికి మరోవైపు సుమారు 10 భారీ భవనాల నిర్మాణం పూర్తి కాగా, మరో ఐదు భవనాలు నిర్మాణంలో ఉన్నాయి. ఇవన్నీ 10 నుంచి 36 అంతస్తుల వరకు ఉండటంతో భవిష్యత్తులోనూ ఈ కూడలి చుట్టు పక్కల భారీ ఎత్తున వాహనాల రాకపోకలు ఉండనున్నాయి. దీంతో భవిష్యత్తులో ట్రాఫిక్ సమస్యలు తారా స్థాయికి చేరుకుంటాయని ట్రాఫిక్ పోలీసులు సూచిస్తున్నాయి. ఔటర్ రింగు రోడ్డును నిర్మించిన హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) అధికారులు దీనిపై ప్రత్యేకంగా అధ్యయనం చేయాలని, ఇంటర్‌చేంజ్‌ను రీ డిజైన్ చేసి ట్రాఫిక్ చిక్కులు లేకుండా వాహనాల రాకపోకలు సాగేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ట్రాఫిక్ నిపుణులు సూచిస్తున్నారు.

### శరవేగంగా విస్తరిస్తున్న ఐటీ కారిడార్..

ప్రస్తుతం రాయదుర్గం వరకు ఉన్న మెట్రో రైలు మార్గాన్ని ఐటీ కారిడార్‌లోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వరకు పొడిగించాలని నిర్ణయించారు. ఇందుకు సంబంధించిన డీపీఆర్‌లు సిద్ధమవుతున్నాయి. నగరం నలుమూలల నుంచి ఐటీ ఉద్యోగులు, భవన నిర్మాణ రంగంలో పనిచేసే వారు, ఇతరులు ఈ ప్రాంతానికి నిత్యం రాకపోకలు సాగించే అవకాశం ఉండటంతో నానక్‌రాంగూడ కూడలి అత్యంత కీలకంగా మారనున్నది. ఈ నేపథ్యంలో రోటరీ తరహాలో ఉన్న కూడళ్ల డిజైన్‌పై పట్టణ ట్రాఫిక్ నిపుణులతో అధ్యయనం చేసి ఇంటర్ చేంజ్‌ల వద్ద ఎదురయ్యే ట్రాఫిక్ చిక్కులకు పరిష్కార మార్గాలను కనుగొనాల్సిన బాధ్యత హెచ్ఎండీఏ అధికారులపై ఉన్నది. ముఖ్యంగా.. ఐటీ కారిడార్‌లో అభివృద్ధి శరవేగంగా చోటు చేసుకోవడంతో పరిస్థితులు చాలా వేగంగా మారిపోతున్నాయి. ఓఆర్‌ఆర్‌తో అనుసంధానం ప్రారంభమయ్యే గచ్చిబౌలి నుంచి మొదలుకొని తెలంగాణ పోలీస్ అకాడమీ వరకు, గచ్చిబౌలి ట్రిపుల్ కూడలి నుంచి మొదలుకొని కోకాపేట ఇంటర్ చేంజ్ వరకు ఐటీ కారిడార్ ప్రాంతం విస్తరించి ఉంది. ఈ ప్రాంతాల్లోనే ఐటీ కంపెనీలతో పాటు నివాస ప్రాంతాలు భారీ సంఖ్యలో వస్తుండటంతో ఇక్కడి రోడ్లు, ట్రాఫిక్ కూడళ్లు సరిపోయే పరిస్థితి లేదని ట్రాఫిక్ నిపుణులు పేర్కొంటున్నారు. దీనికి తోడు ఐటీ కారిడార్ పరిధి తర్వాత ఉన్న హైదరాబాద్– బీజాపూర్ రోడ్డు జాతీయ రహదారి ప్రారంభమయ్యే తెలంగాణ పోలీస్ అకాడమీ ఇంటర్‌చేంజ్ వద్ద ఉన్న రోటరీలు ట్రాఫిక్ ఇబ్బందులకు కారణమవు తున్నాయని గుర్తించారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తున్న ఇంటర్‌చేంజ్ కూడళ్లపై సమగ్రంగా అధ్యయనం చేసి శాశ్వత పరిష్కార మార్గం చూపాలని వాహనదారులు కోరుతున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**PEST CONTROL**



★చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-334110

**PACKERS & MOVERS**



★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-334207

**GOLD FINANCE**



★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-328144

**GOLD RELEASE**

★మీ బంగారం ముత్తూట్, మణప్పురం మరియు ఏ ఇతర బ్యాంకుల్లో తాకట్టు ఉన్నా, విడిపించి కొనబడును. 100% గ్యారంటీ. Ph: 9010025779. NT-327656

**OLD AGE HOME**



★వృద్ధులు & భార్యాభర్తలు A/c & N/C అటాచ్డ్ బాత్‌రూం, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి, 24/7 మెడికల్ సర్వీస్. Ph: 7981467036, 9391039990, 9515474083. NT-327838

**TOURS & TRAVELS**



★మహదేవ టూర్స్: 07/07 - అమరనాథ్ + నవదేవి యాత్ర; ★20/09 - చార్‌ధామ్ యాత్ర; ★కార్తీకం 06/11 - కాశీ యాత్ర @ 9908844377. NT-334106

**TOURS & TRAVELS**

★మహదేవ టూర్స్: చార్ ధాం యాత్ర 20 సెప్టెంబర్, అమరనాథ్ యాత్ర 7 జూలై, కాశీ యాత్ర 5 అక్టోబర్ మరియు 6 నవంబర్ @ 9908844377. NT-339515

**PLOT FOR SALE**



★VIJ హైవేకు చౌటుప్పల్ మున్సిపాలిటీలో 50 ఎకరాల HMDA & RERA ప్లాట్లు కలవు & ఇబ్రహీంపట్నం టౌన్‌కి దగ్గరలో BDL కంపెనీ ప్రక్కన 100 ఫీట్స్ రోడ్‌కు ప్లాట్లు కలవు. Ph: 9989032598. NT-333858

★కే॥ 9 లక్షలకే DTCP అప్రూవ్డ్ ప్లాట్లు నియర్ వంగపల్లి/బీబీనగర్ & ఘట్‌కేసర్ HMDA ప్లాట్లు కలవు. మీ పిల్లల భవిష్యత్తుకై ఇప్పుడే కాల్ చేయండి. 9666703666. NT-320393

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్టుతో 40 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-327828

**రెసిడెన్షియల్ ప్లాట్లు**

★నియర్ యాదగిరిగుట్ట తక్కువ ధరలో రెసిడెన్షియల్ ప్లాట్స్ కలవు. క్లియర్ టైటిల్, ఫ్రీ రిజిస్ట్రేషన్, 40x30 రోడ్. సంప్ర: 6309771255. NT-320394

**WANTED**



★ప్రముఖ ISO సర్టిఫైడ్ సంస్థ నందు పని చేయుటకు నిరుద్యోగ యువకులు మరియు హెల్పర్స్, సూపర్‌వైజర్స్ మరియు మార్కెటింగ్ సిబ్బంది వెంటనే కావలెను. Ph: 7675910480. NT-334220

★రక్షణ సెక్యూరిటీ ఆఫీస్‌లో పని చేయుటకు టెలికాలర్ కావలెను. కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న వారికి ప్రాధాన్యత. 8500199996. NT-334139

★స్త్రీ/పు॥లు సెక్యూరిటీ గార్డ్స్, ASO, Qly: 10th-డిగ్రీ, 8 గంటలు. జీతం: 25 to 35 వేలు, Ex సర్వీస్‌మెన్ 8 గంటలు, జీతం: 30 వేలు, హౌస్‌కీపింగ్ 12 వేలు-15 వేలు. All ఏరియాస్. Ph: 9030121804. NT-311995

**WANTED**

★L.B.నగర్ ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆఫీస్ నందు లేడీ రిసెప్షనిస్ట్, లేడీ టెలికాలర్లు, మార్కెటింగ్ టీం లీడర్లు కావలెను. మంచి జీతం + కమీషన్ ఇవ్వబడును. Ph: 9440499532 / 8096403602. NT-327629

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073. NT-327729-All

**TEACHERS REQUIRED**

★Wanted Trained, & Experienced Teachers to teach upto 7th Class and an Adm. / Comp. Asst. for a New School in Balaji Nagar, Yapral, Sec-Bad. Send CVs to chakrusvn@gmail.com, 9391574284. NT-334223

**CHANGE OF NAME**

★I, MOHMAD AMEER ANJA alias MOHD AMEER ANJA, S/o. Abdul Rehman, R/o. 4-153, Satyasai Nagar, Jillelaguda, RR Dist-500 079, Qualification: M.A., B.Ed., Designation: School Asst., Emp. 1749950, shall henceforth be known as MOHAMMED AMEER HAMZA, S/o. Abdul Rahman for the purpose of Name Correction occurred in all Records, due to parental mistakes. NT-PB

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

చిక్కడపల్లి, సికింద్రాబాద్ : 9182777202
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125
అమీర్‌పేట్, మెహదీపట్నం : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205





## నోటాకు నాలుగో స్థానం

- ఈసారి నోటాకు పోలైన ఓట్లు 6308
- గత పార్లమెంట్ ఎన్నికల్లో నోటాకు పోలైన 9220 ఓట్లు
- పోస్టల్ బ్యాలెట్ ఓట్లలోనూ బీజేపీకి ఆధిక్యం
- బీజేపీ అభ్యర్థి కొండాకు 11,365 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు

వికారాబాద్, జూన్ 4 (నమస్తే తెలంగాణ) : చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల్లో చాలా మంది ఓటర్లు నోటాకు మొగ్గు చూపారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలోని చేవెళ్ల, రాజేంద్రనగర్, మహేశ్వరం, శేరిలింగంపల్లి, వికారాబాద్, తాండూరు, పరిగి అసెంబ్లీ నియోజకవర్గాల్లోని ఓటర్లు చాలా వరకు నోటాకు ఓటేశారు. 2019 పార్లమెంట్ ఎన్నికలతో పోలిస్తే ఈ ఎన్నికల్లో నోటాకు పడిన ఓట్లు కొంతమేర తగ్గింది. గత పార్లమెంట్ ఎన్నికల్లో నోటాకు 9220 ఓట్లు మాత్రమే రాగా, ఈ పార్లమెంట్ ఎన్నికల్లో 6308 ఓట్లు నోటాకు పోలయ్యాయి. గత ఎన్నికలతో పోలిస్తే ఈ ఎన్నికల్లో 2912 ఓట్లు తక్కువగా పోలయ్యాయి. అయితే ఏదేని నియోజకవర్గంలో పోటీ చేసే అభ్యర్థులెవరూ నచ్చకపోతే నోటాకు ఓటేసే అవకాశాన్ని ఓటర్లకు ఎన్నికల సంఘం కల్పించడంతో చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో నోటాకు ఓటర్లు ఓటేశారు. ఓట్ల లెక్కింపులో భాగంగా ప్రతి రౌండ్‌లో నోటాకు వచ్చిన ఓట్లు పెరిగాయి. ప్రతి రౌండ్‌లో స్వతంత్ర అభ్యర్థులకు మించి నోటాకు ఓట్లు రావడం గమనార్హం. చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో నాలుగో స్థానంలో నోటా నిలువడం గమనార్హం. మరో వైపు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పేరిట మరొకరు పోటీలో ఉన్న అభ్యర్థికి 3 వేలకుపైగా ఓట్లు పోలుకాగా, నోటా తర్వాత స్థానంలో నిలిచారు. ఏ మాత్రం తేడా లేకుండా కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పేరిట మరొక అభ్యర్థి బ్యాలెట్ యూనిట్‌లో 4వ స్థానంలో ఉండగా కొంత మంది ఓటర్లు అయోమయంలో 4వ స్థానంలో ఉన్న అభ్యర్థికి ఓటేయడంతో ఐదో స్థానంలో నిలిచారు.

### పోస్టల్ బ్యాలెట్‌లోనూ బీజేపీకే ఆధిక్యం..

పోస్టల్ బ్యాలెట్ ఓట్లలోనూ బీజేపీ అధిక్యత సాధించింది. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో మొత్తం 19,397 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలుకాగా, బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి 11,365 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డికి 6124 ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు 1428 ఓట్లు పోలయ్యాయి. కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేరిట పోటీలో ఉన్న మరొక అభ్యర్థికి పోస్టల్ బ్యాలెట్ ఓట్లలోనూ 12 ఓట్లు రావడం గమనార్హం.

### మూడు బ్యాలెట్ యూనిట్లతో ఓటర్లు కన్ఫ్యూజన్..

చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల్లో ఒక్కో పోలింగ్ కేంద్రంలో మూడు బ్యాలెట్ యూనిట్లను వినియోగించారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ బరిలో 43 మంది అభ్యర్థులు పోటీ చేయడంతో మూడు బ్యాలెట్ యూనిట్లను ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. మూడు బ్యాలెట్ యూనిట్లతో ప్రధాన పార్టీల అభ్యర్థులకు కొంతమేర నష్టం జరిగింది. మూడు బ్యాలెట్ యూనిట్లు ఉండటంతో కొంత మంది ఓటర్లు అయోమయానికి గురైనట్లు పోలైన ఓట్లను పరిశీలిస్తే తెలుస్తున్నది. ఆయా పార్టీల అభ్యర్థులు బ్యాలెట్ యూనిట్‌లో మొదటి స్థానం, రెండో స్థానం, మూడో స్థానంలో తమకు ఓటేసి గెలిపించాలని ప్రచారంలో భాగంగా ఓటర్లను కోరారు. ఇంత వరకు బాగానే ఉన్న పోలింగ్ కేంద్రంలో మూడు బ్యాలెట్లు ఉండటంతో కొందరు ఓటర్లు అయోమయంతో రెండో బ్యాలెట్ యూనిట్లలోని మొదటి మూడు స్థానాల్లో ఉన్న అభ్యర్థులకు, మరికొందరు మూడో బ్యాలెట్ యూనిట్‌లోని మొదటి మూడు స్థానాల్లోని అభ్యర్థులకు ఓటేసినట్లు పోలైన ఓట్లను చూస్తే స్పష్టంగా అర్థమవుతున్నది. రెండు, మూడు బ్యాలెట్ యూనిట్లలోని మొదటి మూడు స్థానాల్లో అభ్యర్థులకు ప్రతి రౌండ్‌లోనూ 300–400 ఓట్లు పోల్ కావడం గమనార్హం.

## మహిళకు టోకరా

బంజారాహిల్స్, జూన్ 4: కుటుంబ సభ్యుల అకౌంట్‌లో డబ్బు డిపాజిట్ చేసేందుకు వచ్చిన ఓ మహిళకు టోకరా వేసి.. డబ్బులు కాజేసిన ఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. పశ్చిమ బెంగాల్‌కు చెందిన రమా మండల్ పదేండ్లుగా బంజారాహిల్స్ రోడ్ నం. 14లోని క్రాస్ విండ్స్ అపార్ట్‌మెంట్స్‌లో కేర్‌టేకర్‌గా పనిచేస్తున్నది. ఈ నెల 2న ఆమె సొంతూరులో ఉంటున్న కుమారుడు ఆకాశ్ మండల్ అకౌంట్‌లో డబ్బులు డిపాజిట్ చేసేందుకు బంజారాహిల్స్ రోడ్ నం. 10లోని ఎస్‌బీఐ బ్యాంకు వద్దకు వెళ్లింది. అక్కడ క్యాష్ డిపాజిట్ మిషిన్ వద్ద డబ్బులు వేసేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో ఓ వ్యక్తి ఆమె వద్దకు వచ్చాడు. తనకు అర్జెంట్‌గా క్యాష్ కావాలి.. మీ వద్దనున్న నగదు తనకు ఇస్తే ఫోన్ పే ద్వారా ఆ డబ్బును ఆకాశ్ మండల్‌కు పంపిస్తానంటూ నమ్మబలికాడు. దీంతో రూ.20వేలు అతడికి ఇవ్వగా.. ఫోన్ పే ద్వారా పంపించినట్లు గుర్తు తెలియని వ్యక్తి మెసేజ్ చూపించి అక్కడి నుంచి వెళ్లిపోయాడు. కొద్ది సేపటి తర్వాత ఆమె కుమారుడికి ఫోన్ చేసి డబ్బుల గురించి తెలుసుకోగా.. తన అకౌంట్‌లోకి డబ్బు రాలేదని చెప్పాడు. రెండు రోజులైనా డబ్బులు రాకపోవడంతో మోసపోయినట్లు గుర్తించిన బాధితురాలు మంగళవారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## విద్యుత్ షాక్‌తో కార్మికుడి మృతి

మన్సూరాబాద్, జూన్ 4: విద్యుత్ షాక్‌కు గురై ఓ భవన కార్మికుడు మృతి చెందాడు. ఈ ఘటన నాగోల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, మర్రిపల్లి గ్రామానికి చెందిన వర్కూరి సత్తయ్య (45) కూలీ. మర్రిపల్లిలో నక్క ప్రభు నూతనంగా ఓ భవనాన్ని నిర్మిస్తున్నాడు. ఆ భవనంలో కూలీ పనులు చేసేందుకు సత్తయ్య మంగళవారం ఉదయం 6 గంటలకు వెళ్లాడు. మొదటి అంతస్తులో పనిచేస్తూ ఐరన్ రాడ్డును కిందకు వేస్తుండగా.. పక్కనే విద్యుత్ వైర్లకు తగలడంతో షాక్‌కు గురై మొదటి అంతస్తు నుంచి కింద పడిపోయాడు. అతడిని వెంటనే చికిత్స నిమిత్తం నాగోల్ చౌరస్తాలోని శ్రీలక్ష్మి మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌కు తరలించారు. తీవ్రంగా గాయపడిన సత్తయ్యను పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి కుమారుడు రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాగోల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు.

## మహిళ హత్య



లలిత (ఫైల్)

బడంగ్‌పేట, జూన్ 4: మీర్‌పేట పోలీసు స్టేషన్ పరిధిలో ఓ మహిళ హత్యకు గురైంది. ఎస్ఐ గోవింద స్వామి కథనం ప్రకారం.. మహేశ్వరం మండలం కేసీ తండాకు చెందిన ప్రభు కూతురు స్వాతి వివాహం రెండేండ్ల కిందట వినాయకహిల్స్ నివాసి లలిత కుమారుడు జయరాంతో జరిగింది. కొద్ది రోజులు స్వాతి, జయరాం కాపురం సజావుగానే సాగింది. ఈ మధ్య కాలంలో అత్త లలిత, కోడలు స్వాతి మధ్య గొడవలు మొదలయ్యాయి. మంగళవారం కూడా వీరి మధ్య గొడవలు జరిగాయి. ఈ విషయం తెలిసిన ప్రభు కూతురు వద్దకు వచ్చాడు. గొడవకు సంబంధించిన వివరాలను తెలుసుకుంటున్న క్రమంలో లలిత, ప్రభు గొడవ పడ్డారు. కోపంతో ప్రభు నెట్టడంతో లలిత కిందపడిపోయింది. ఇంట్లో ఉన్న సుత్తెతో ప్రభు దాడి చేయడంతో లలిత తలకు బలంగా దెబ్బ తగిలి మరణించింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.